

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 02 జూన్ 2024




# కూటమికే జై! ఎగ్జిట్ పోల్స్ అంచనా..

ఒకట్రెండు తప్ప అన్నీ కూటమికే జై!

**టీడీపీ కూటమికి అనుకూలంగా..**

**పీపుల్స్ పల్స్, ప్రిజమ్, చాణక్య స్ట్రాటజీ, రైజ్ పొలిటికల్, పీటీఎస్, పయనీర్,జనగళం, కేకే సర్వేస్, ఇండియా టీవీ-సీఎన్ఎక్స్, ఇండియాటుడే, రిపబ్లిక్ టీవీ-మాట్రిజ్, ఏబీపీ-సీవోటర్.. సీఎన్ఎన్-న్యూస్18, టుడే చాణక్య 161 స్థానాలు వస్తాయన్న 'కేకే సర్వేస్' గత ఎన్నికల్లో దాదాపుగా నిజమైన ఆ సంస్థ అంచనాలు**

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో టీడీపీ కూటమి ఘనవిజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు అంచనా వేశాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాబోతోందని ప్రకటించాయి. జాతీయ స్థాయి సర్వే సంస్థల్లో అత్యధికం.. కూటమి వైపే మొగ్గు చూపించాయి. ఒక సర్వే సంస్థ మాత్రమే వైసీపీకి అనుకూల ఫలితాలను వెల్లడించింది.

రాష్ట్రానికి చెందిన సర్వే సంస్థల్లో కొన్ని తప్ప మిగిలినవి కూడా టీడీపీ కూటమిదే విజయమని పేర్కొన్నాయి. కొన్ని సర్వేల్లో టీడీపీ కూటమికి భారీ మొగ్గు వ్యక్తం కావడం విశేషం. వైసీపీకి అనుకూలత వ్యక్తం చేసిన సర్వేలు ఆ పార్టీకి కొద్ది మొగ్గు మాత్రమే చూపించాయి. లోక్‌సభ ఎన్నికల తుది (ఏడో) దశ పోలింగ్ పూర్తయిన తర్వాత శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి ఎగ్జిట్ పోల్స్ వెలువడడం మొదలైంది. లోక్‌సభ స్థానాల ప్రాతిపదికన జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అనేక సంస్థలు తమ సర్వే ఫలితాలను విడుదల చేశాయి.

ప్రముఖ జాతీయ మీడియా సంస్థలు కొన్ని భాగస్వామ్య సంస్థలతో కలిసి పోలింగ్ సరళిపై సర్వేలు చేశాయి. పోలింగ్ రోజు ఓటు వేసిన ఓటర్ల నుంచి తెలుసుకున్న అభిప్రాయ సేకరణ కావడంతో వీటిని ఎగ్జిట్ పోల్స్‌గా పిలుస్తున్నారు. మిగిలిన సర్వేలతో పోలిస్తే ఇవి వాస్తవ ఫలితాలకు దగ్గరగా ఉంటాయన్న అభిప్రాయం ఉండడంతో ప్రజల్లో వీటిపై అమితమైన ఆసక్తి వ్యక్తమవుతోంది.

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సర్వే నిర్వహించిన జాతీయ స్థాయి మీడియా సంస్థల్లో ఎక్కువ.. ఏపీలో టీడీపీ కూటమి భారీ విజయం సాధించబోతున్నట్లు తెలిపాయి. ఇండియా టీవీ–సీఎన్ఎక్స్, సీఎన్ఎన్–న్యూస్18, ఏబీపీ–సీ–వోటర్, టుడేస్ చాణక్య, పిమార్క్, జన్ కీ బాత్, రిపబ్లిక్ టీవీ–మాట్రిజ్, ఇండియాటుడే సంస్థల సర్వేలు కూటమి విజయాన్ని అంచనా వేశాయి. ఒక్క టైమ్స్ నౌ–సీటీజీ మాత్రం వైసీపీ రెండోసారి గెలవబోతున్నట్లు అభిప్రాయపడింది.

అదీ స్వల్ప మెజారిటీనే సూచించడం గమనార్హం. ఆ పార్టీకి 14 లోక్‌సభ స్థానాలు వస్తాయని.. కూటమికి 11 వస్తాయని పేర్కొంది. మిగిలిన సర్వేలు మాత్రం టీడీపీకి భారీ విజయాన్ని సూచించాయి. ఇండియా టీవీ సర్వే టీడీపీ కూటమికి 19–23 సీట్లు వస్తాయని పేర్కొంటే.. ఏబీపీ–సీ వోటర్ సర్వే ఏకంగా 21–25 ఎంపీ సీట్లు వస్తాయని తెలపడంవిశేషం. సీఎన్ఎన్–న్యూస్18 చానల్ కూటమికి 19–22 సీట్లు వస్తాయని తెలిపింది. పి–మార్క్ కూడా 19–22 ఎంపీ సీట్లు కూటమికే వస్తాయని పేర్కొనగా.. జన్ కీ బాత్ మాత్రం 12–15 సీట్లు వస్తాయని తెలిపింది.

కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పూర్తిసమన్వయ సహకారాలతో పనిచేశాయని.. అధికారపక్షంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓట్ల రూపంలో మార్చుకోవడంలో విజయం సాధించాయని 'ఇండియాటుడే' చర్చలో పలువురు విశ్లేషకులు అభిప్రాయపడడం గమనార్హం.

కొన్ని అటు.. కొన్ని ఇటు!

రాష్ట్ర స్థాయిలో కొన్ని సర్వే సంస్థలు కూటమికి విజయాన్ని పేర్కొనగా మరి కొన్ని వైసీపీకి అనుకూల ఫలితాలు వెలువరించాయి. ఈసారి ఊరూ పేరూ లేని అనేక సంస్థలు ఎగ్జిట్ పోల్స్ పేరుతో సర్వేల వివరాలు ప్రకటించడంతో వాటిని చూసేవారు అయోమయానికి గురయ్యారు.

ఇందులో గత ఎన్నికల నుంచి సర్వే ఫలితాలు ప్రకటిస్తున్నవి కొన్ని మాత్రమే ఉన్నాయి. ఉదాహరణకు కేకే సర్వే అనే సంస్థ గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్‌లో సూచించింది. ఆ పార్టీకి 140 వస్తాయని తెలుపగా.. ఓట్ల లెక్కింపులో 151 వచ్చాయి. అదే సంస్థ ఈసారి కూటమికి 161 సీట్లు వస్తాయని ప్రకటించింది.

ఇందులో టీడీపీకి 133, జనసేనకు 21, బీజేపీకి 7 సీట్లు వస్తాయని తెలిపింది. ఈ సంస్థ సర్వే ప్రకారం వైసీపీకి 14 మాత్రమే వస్తాయి.పలు రాష్ట్రాల్లో సర్వేలు నిర్వహిస్తూ ఆ రంగంలో ప్రఖ్యాతి పొందిన పీపుల్స్ పల్స్ సంస్థ కూడా టీడీపీ కూటమి 111–135 సీటతో విజయం సాధించబోతోందని తెలిపింది.

ఆ సంస్థ అంచనా ప్రకారం.. టీడీపీకి 95–110, జనసేనకు 14–20, బీజేపీకి 2–5.. వైసీపీకి 45–60 అసెంబ్లీ సీట్లు లభించే అవకాశం ఉంది. ఇక ఎంపీ సీట్లు టీడీపీకి 13–15 వస్తాయని, వైసీపీకి 3–5 వస్తాయని ఈ సంస్థ అంచనా వేసింది.

తెలుగు రాష్ట్రాల్లో పేరున్న సర్వే సంస్థల్లో ఒకటైన 'ఆరా' సంస్థ వైసీపీయే మళ్లీ విజయం సాధిస్తుందని పేర్కొంది. ఆ సంస్థ అంచనాల ప్రకారం.. వైసీపీకి 94–104 సీట్ల మధ్యలో వస్తాయి. టీడీపీ కూటమికి 71–81 రావచ్చు.

వైసీపీకి 49 శాతం ఓట్లు, కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని ఆ సంస్థ అభిప్రాయపడింది.

సర్వే రంగంలో తరచూ వినిపించే రైజ్ సంస్థ కూడా టీడీపీ కూటమి వైపే మొగ్గు ఉన్నట్లు తెలిపింది. కూటమికి 113–122 వస్తాయని, వైసీపీకి 48–60 రావచ్చని పేర్కొంది.

ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు 'చాణక్య' పార్థ దాస్ వైసీపీకి 110–120 స్థానాలు రావచ్చని అంచనా వేశారు.

లోక్‌సభ సీట్లు మాత్రమే ఎవరికి ఎన్ని వస్తాయో అంచనా వేసిన జాతీయ సర్వే సంస్థలు.. అసెంబ్లీ ఎన్నికల్లోనూ టీడీపీ కూటమే గెలుస్తుందని పేర్కొన్నా.. సీట్ల సంఖ్యను పేర్కొనలేదు.

వైసీపీకి అనుకూలంగా..

ఆరా, రేస్, ఆపరేషన్ చాణక్య, ఆత్మసాక్షి ఎస్ఏఎస్, పోల్ స్ట్రాటజీ, అగ్నివీర్, పొలిటికల్ లేబొరేటరీ, జన్‌మత్, ర్యాప్ స్ట్రాటజీ, టైమ్స్ నౌ–ఈటీజీ..

జనసేనకు జై కొట్టిన ఎగ్జిట్ పోల్స్

రాష్ట్ర అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ జనసేనకు భారీ విజయాన్ని సూచిస్తున్నాయి. ఎక్కువ సర్వే సంస్థలు ఆ పార్టీ 15 నుంచి 18 అసెంబ్లీ స్థానాల్లో గెలవబోతున్నట్లు తెలిపాయి. అలాగే పోటీచేసిన రెండు లోక్‌సభ స్థానాలు.. మచిలీపట్నం, కాకినాడలో కూడా విజయం సాధించనుందని పేర్కొన్నాయి.

గత ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీచేసి ఓటమిపాలైన ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. ఈసారి పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి దాదాపు 40–50 వేల భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని వెల్లడించాయి. పొత్తులో భాగంగా జనసేన 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయగా..


18 చోట్ల గెలుపు తథ్యమని పలు సర్వే సంస్థలు పేర్కొన్నాయి. 14 నుంచి 21 సీట్లు గెలిచే అవకాశం ఉందని 'పీపుల్స్ పల్స్' తెలిపింది. మొత్తం 21 స్థానాలూ దానివేనని 'కేకే సర్వేస్' అంచనా వేసింది. వైసీపీ మళ్లీ గెలుస్తుందని అంచనా వేసిన 'ఆరా' మస్తాన్ కూడా జనసేన మెజారిటీ అసెంబ్లీ స్థానాల్లో గెలవబోతున్నట్లు చెప్పారు.

రాష్ట్ర స్థాయి సర్వే సంస్థల అంచనాలు (అసెంబ్లీ సీట్లు)

| సంస్థ | టీడీపీ కూటమి | వైసీపీ |
|---|---|---|
| కేకే సర్వేస్ | 161 | 14 |
| పీపుల్స్ పల్స్ | 111–135 | 45–60 |
| రైజ్ | 103–118 | 48–60 |
| స్మార్ట్ సర్వే | 93 | 82 |
| ఆరా | 71–81 | 94–104 |

జాతీయ స్థాయి సంస్థల సర్వే అంచనాలు (ఎంపీ సీట్లు)

| సంస్థ | టీడీపీ కూటమి | వైసీపీ |
|---|---|---|
| ఇండియా టీవీ–సీఎన్ఎక్స్ | 19–23 | 3–5 |
| సీఎన్ఎన్–న్యూస్18 | 19–22 | 5–8 |
| ఏబీపీ–సీ వోటర్ | 21–25 | 0–4 |
| టైమ్స్ నౌ–సీటీజీ | 11 | 14 |
| టుడేస్ చాణక్య | 22 | 3 |
| రిపబ్లిక్ టీవీ–మాట్రిజ్ | 18 | 7 |
| ఇండియాటుడే | 21–23 | 2–4 |



ఆంధ్రప్రదేశ్

అసెంబ్లీ ఎగ్జిట్ పోల్స్

| సర్వే సంస్థ | ఎన్డీయే | వైకాపా |
|---|---|---|
| చాణక్య స్ట్రాటజీస్ | 114–125 | 39–49 |
| పీపుల్స్ పల్స్ | 111–135 | 45–60 |
| పయనీర్ | 144 | 31 |
| జనగళం | 104–118 | 44–57 |
| రైజ్ | 113–122 | 48–60 |
| కేకే సర్వేస్ | 161 | 14 |
| ఆరా | 71–81 | 94–104 |



ఆంధ్రప్రదేశ్

లోక్‌సభ ఎగ్జిట్‌పోల్స్

| సర్వే సంస్థ | ఎన్డీయే | వైకాపా |
|---|---|---|
| ఇండియా టుడే–యాక్సిస్ మై ఇండియా | 21–23 | 2–4 |
| ఎన్డీటీవీ | 18 | 7 |
| ఏబీపీ–సీ ఓటర్ | 21–25 | 0–4 |
| న్యూస్18 మెగా | 19–22 | 5–8 |
| రిపబ్లిక్– పీమార్క్ | 14 | 11 |
| జన్ కీ బాత్ | 10–17 | 8–13 |
| టైమ్స్ నౌ | 11 | 14 |
| ఇండియా టీవీ | 19–21 | 3–5 |
| టుడేస్ చాణక్య | 19–25 | 0–6 |
| చాణక్య స్ట్రాటజీస్ | 17–18 | 6–7 |
| రైజ్ | 17–20 | 7–10 |
| ఆరా | 10–12 | 13–15 |

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


SRI TV

ఆదివారం, 02 జూన్ 2024









## నాదెండ్ల మనోహర్ ని కలిసిన చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర

శతఘ్ని న్యూస్: తెనాలి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ(పిఏసి) చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర కలిసి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అదేవిధంగా చంద్రగిరి నియోజకవర్గంలోని ఇటీవల జరిగిన దౌర్జన్య ఖాండ మరియు రాజకీయ పరిస్థితులు గురించి అలాగే వైసిపి చేస్తున్న దౌర్జన్యాలు మరియు నకిలీ కేసులు గురించి కూలంకుషంగా వివరించడం జరిగింది, సుదీర్ఘంగా చర్చించిన తరువాత నాదెండ్ల మనోహర్ చాలా సానుకూలంగా స్పందించి ఎన్నికల నేపథ్యంలో అడ్డంకులు వస్తాయి, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీకు ఇచ్చిన బాధ్యతలతో మరింత సమిష్టిగా కృషి చేయండి అని, రానున్న రోజులు ఉమ్మడి ప్రభుత్వంది, మీకు పార్టీ అన్ని విధాలుగా లీగల్ టీంతో అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. అలాగే కౌంటింగ్ అప్పుడు మరింత జాగ్రత్త వహించాలని అన్నివిధాలుగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు

## ఘనంగా హనుమత్ జయంతి ఉత్సవాలు





శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, బొడ్లపాడు గ్రామంలో హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు అద్భుతంగా జరగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గం టీడీపీ బీజేపీ కూటమి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ, పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ నెంబర్ నిమ్మల నిబ్రమ్, టీడీపీ సీనియర్ నాయుకులు నిమ్మక పాండురంగా, బొడ్లపాడు శ్రీ ఆంజనేయ ఆలయ ధర్మకర్త పొన్నాడ ప్రసాద్ బాబు, అరకు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శులు పొన్నాడ నాగేశ్వరావు, జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, వీరఘట్టం జనసేన టౌన్ నాయుకులు సరిపల్లి అచ్యుత్ గెల్లాంకి కిషోర్ మరియు పార్టీలకు అతీతంగా బొడ్లపాడు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పూజారి బాబు పరిమి వెంకటరమణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య నాయుకులు జయకృష్ణ, నిబ్రమ్, పండురంగ లకు నాగేశ్వరావు చేతులు మీదగా చిరు సత్కారం చెయ్యడం జరిగింది. గ్రామస్థులు జై శ్రీరామ్ జై శ్రీ అంజనేయం అనే నినాదాలు చేసారు.

## సౌల్ రాజుకు నివాళులర్పించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఆళ్లగడ్డ టౌన్ ఎల్ ఎం కాంపౌండ్ కు చెందిన ఇరిగేల కుటుంబ అభిమాని గవర్నమెంట్ టీచర్ పి.ఈ.టి మాస్టర్ సౌల్ రాజు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన యొక్క పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఆ కుటుంబాన్ని ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగల సూర్యనారాయణ రెడ్డి మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పరామర్శించడం జరిగింది.

## రాష్ట్రంలో కూటమిదే అధికారం: సోమరౌతు అనూరాధ



శతఘ్ని న్యూస్: వేమూరు, గత మే నెలలోజరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ పేర్కొన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని,రైతులకు కౌలు రైతులకు ఈతోది క సాయం అందజేశారన్నారు. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కూటమి ఏర్పాట్లు పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేశారని, ఆయన కృషి ఎనలేనిదన్నారు. ఎగ్జిట్ పోల్స్ లో ప్రకటించిన విధంగా జనసేన కూటమి అధిక మెజార్టీ సాధించబోతున్నదని, అదేవిధంగా రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొంది కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అధిక మెజార్టీతో గెలుపొంది రాబోయే ప్రభుత్వంలో మంత్రిగా క్రియాశీలక పాత్ర పోషిస్తారని అనురాధ దీమా వ్యక్తం చేశారు.కూటమికి మద్దతుగా నిలిచిన ప్రజలందరికీ అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కూటమి ప్రభుత్వంలో కార్యకర్తలకు, ప్రజలకుపార్టీ అండగా ఉంటుందని, ప్రజలకు సేవ చేయటంలో కూటమి నాయకులు ముందుంటారని ఆమె పేర్కొన్నారు.

## నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: తెనాలి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరాం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పవన్ కళ్యాణ్ మరియు ఉదయ్ శ్రీనివాస్ అత్యధిక మెజారిటీతో గెలవాలని ప్రత్యేకపూజలు

శతఘ్ని న్యూస్: పిఠాపురం, హనుమాన్ జయంతి సందర్భంగా పాదగయ క్షేత్రంలో ఎన్నారై వీర మరియు కొత్తెం సుధీర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి పవన్ కళ్యాణ్ అలాగే ఎంపి అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చాలని ఆశీస్తూ హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తెం రాజు, కొత్తెం సీతబాబు, కొత్తెం బాబురావు(ఎక్స్ చైర్మన్), కొత్తెం మధు, మెగా ఫ్యామిలీ టౌన్ ప్రెసిడెంట్ పెదిరెడ్డి నందిబాబు, బాలిపల్లి అనిల్, చక్కపల్లి వినయ్ కుమార్,కామిరెడ్డి శివశంకర్, చల్లా ఆకాశ్, పోలనాటి శేఖర్, బండే కృష్ణార్జున, గౌతు రాజా తదితరులు పాల్గొన్నారు.






## కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ కు అండగా నిలిచిన గల్ఫ్ జనసైన్యం




శతఘ్ని న్యూస్: గల్ఫ్ జనసైన్యం వారి ఆధ్వర్యంలో శనివారం, తూర్పుగోదావరి జిల్లా నర్సిపూడి గ్రామం చెందిన జనసైనికుడు తాపీ మేస్త్రి కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ కరెంట్ షాక్ కి గుర్రై ఆపరేషన్ కి తమవంతు సాయంగా గల్ఫ్ జనసైన్యం గ్రూపు సభ్యులు అడపా శీను రాజమండ్రి అభయ హాస్పిటల్ కి వెళ్లి వాళ్ల అక్కకి రూపాయలు 10000/- ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ సహాయంకు సహాయసహకారాలు అందచేసిన గల్ఫ్ జనసైన్యం గ్రూపు సభ్యులు ప్రతి ఒక్కరికి మరియు ఇలాంటి సహాయ కార్యక్రమాలకు పునాదివేసిన జనసేన అదినేత పవన్ కళ్యాణ్ కి దుర్గాప్రసాద్ కుంటుంబ సభ్యులు దన్యవాదాలు తెలిపారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 02 జూన్ 2024



## అనిశెట్టి స్వామి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ నాగబాబు



శతఘ్ని న్యూస్: జనసేన ఎన్.ఆర్.ఐ. ముఖ్య నాయకులు శ్రీ అనిశెట్టి స్వామి మాతృమూర్తి శ్రీమతి అనిశెట్టి శేషారత్నం గారు తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు శ్రీ అనిశెట్టి స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. కాజులూరు మండలం శీల గ్రామంలో శ్రీ అనిశెట్టి స్వామి, ఆయన తండ్రి గారు శ్రీ అనిశెట్టి రాములును ఓదార్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ కోసం శ్రీ అనిశెట్టి స్వామి చాలా కష్ట పడ్డారని, ఆయన తల్లి గారిని కోల్పోవడం చాలా బాధాకరమని శ్రీ నాగబాబు గారు అన్నారు. శ్రీ అనిశెట్టి స్వామి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ కుమార్, పార్టీ నేతలు శ్రీ పంచకర్ల సందీప్, శ్రీ చిక్కాల దొరబాబు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్రీ సురవరపు సురేష్, శ్రీ దేవరపల్లి చిన్నబాబు, శ్రీ మర్నేడి రంగబాబు, శ్రీ పిల్లా శ్రీధర్, శ్రీ మధు వీరేష్, శ్రీ తెలగంశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీ జ్యోతుల శ్రీనివాస్ తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, హనుమాన్ జయంతి రోజున తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఎదురయ్యే సంక్షోభాల నుంచి బయటపడి ఆయురారోగ్యాలతో ఉండాలని సంకట విమోచనుడు అందరి కష్టాలను తొలగించి దుష్టశక్తులను ఎదుర్కొనే శక్తిని దేశ ప్రజలందరికీ ప్రసాదించాలని కోరుకుంటూ, రెండు తెలుగు రాష్ట్ర ప్రజలకు మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులకు కార్యకర్తలకు మహిళలకు మిత్రులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## పట్టణంలో లీకులతో కలుషిత నీటిసరఫరా: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, పట్టణంలో తాగునీటి నిర్వహణలో అధికారుల వైఫల్యాలు వెక్కిరిస్తున్నాయని, అధికారులు అలసత్యం వీడి పట్టించుకోకపోతే విజయవాడలో జరిగిన పరిస్థితి పునరావృతం అవుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రకో–కన్వీనర్ పెంటేల బాలాజి హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గత పదేళ్ల కిందట పట్టణంలో తాగునీరు కలుషితం కావడం వల్ల పదుల సంఖ్యలో ప్రజలు అనారోగ్యం బారిన పడ్డారని గుర్తు చేశారు. పైపు లీకేజీలతో రహదారులపై ప్రవహిస్తున్న నీరు యంత్రాంగం అలసత్వాన్ని ప్రశ్నిస్తున్నా, రంగుమారి యంత్రాంగం అసలు రంగు బయటపెడుతున్నా, డ్రెయినేజీ మురికి కూపాల్లోంచి తాగునీటి పైపులు తొంగి చూస్తున్నా, అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విజయవాడ మొగల్రాజపురంలో కలుషిత నీటి ప్రభావంతో నలుగురు చనిపోయినా చిలకలూరిపేట అధికారుల్లో చలనం లేదని, మనదాకా వస్తేగాని రంగంలోకి దిగేలా కనిపించటంలేదన్నారు. పట్టణంలో తాగునీటి పైపులైన్ల కోసం వేసిన పైపులు కాలం చెల్లాయని, దశాబ్దాల కిందట వేసిన పైపులతో తరుచూ లీకులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. ఒక లీకు సరిచేసేలోగా మరో ప్రాంతంలో మరో లీకు ఏర్పడుతుందని, ఇందువల్ల డ్రైనేజి నీరు తాగునీటిలో కలసి నీరు కలుషితం అవుతున్నాయని వివరించారు. ఐదేళ్ల వైసీసీ పాలనలో అమృత్ పథకం అటకెక్కిందని, సీఎం జగన్ హామీ ఇచ్చినా ఇంతవరకు నిధులు విడదల చేయలేదన్నారు. దీంతో తాగునీటి నిర్వహణ వ్యవస్థ పునరుద్ధరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని వివరించారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన పాలకులు పట్టించుకోకపోవడం వల్ల ఇటువంటి పరిస్థితి నెలకొందన్నారు. క్లోరినేషన్ ప్రక్రియ సైతం అంతంత మాత్రంగానే సాగుతోందని. మూల జలాన్ని శుద్ధి చేసి ఆలం కలపాలని, తర్వాత క్లోరినేషన్ చేయాలన్నారు. ట్యాంకులు శుభ్రం చేసి నీరు వదలాలని, కానీ ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయటంపై శ్రద్ధ చూపటం లేదని ఆరోపించారు. క్లోరినేషన్ ప్రక్రియ కూడా సరిగ్గా చేయటం లేదని విమర్శించారు. విజయవాడ లాంటి సంఘటన తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని బాలాజి కోరారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాలలో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, హనుమాన్ జయంతిని పరిష్కరించుకొని మంగళగిరి మిద్ది సెంటర్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళగిరి జనసేన నాయకులు వర్రె మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమానికి జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మరియు పార్టీ నాయకులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. అలాగే తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామంలో తాడేపల్లి మండలం యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు మంగళగిరి నియోజకవర్గం ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థి నారా లోకేష్ కి జూన్ 4న విడుదలయ్యే ఎన్నికల ఫలితాల్లో భారీ మెజార్టీతో శాసనసభ్యులుగా గెలవాలని ఆకాంక్షిస్తూ హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ధర్మం కోసం పోరాటం చేసే ప్రతీ ఒక్కరి వెంట నిలబడే అంజనీ పుత్రుడు "హనుమాన్" ఆయన ఆశీస్సులు రానున్న ఎన్నికల ఫలితాల్లో జనసేనపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.టి.ఎం.సి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీధర్, కాపు బలిజ సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గం అధ్యక్షులు తిరుమలశెట్టి కొండలరావు, గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు, ఇప్పటం గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 02 జూన్ 2024





## పోలినాటి సత్యనారాయణకి అండగా పాయకరావుపేట జనసేన



శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్ రాయవరం మండలం, భీమవరం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం భీమవరం గ్రామానికి చెందిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి జనసేన కార్యకర్త పోలినాటి సత్యనారాయణకి ఎస్ రాయవారం మండలం యూత్ ప్రెసిడెంట్ లింగంపల్లి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో భీమవరం జనసేన పార్టీ సహకారంతో పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి చేతుల మీదుగా రూపాయలు 45,000/- ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గెడ్డం ఆకాష్ మండల పెర్సిడెంట్ పప్పల శివ, రంగా, శంకర్, మలేం రాజు, గ్రామ జనసేన నాయకులు తకాశి  కిషోర్, మడగల రాజు భేశెట్టి సతీష్ జనసైనికులు కార్యకర్తలు మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.



## గిరిజన కుటుంబాలను నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోండి: సవర రామూర్తి



శతఘ్ని న్యూస్: మెలియాపుట్టి మండలం, పరుశురాంపురం పంచాయతీ పరిధిలో గల నందవ అనే గిరిజన గ్రామంలో శుక్రవారం రాత్రి భారీ గాలులకు కొన్ని కుటుంబాల ఇంటిపై కప్పులు ఎగిరి పడి నేలమట్టమయ్యాయి. సమస్యను తెలిసిన వెంటనే ఆ కుటుంబం దగ్గరకి వెళ్లే బాధితులను కలిసి సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సవర రామూర్తి మాట్లాడుతూ నందవ గిరిజన గ్రామంలో శుక్రవారం రాత్రి వర్షంతో కూడిన వీచిన ఈదురుగాలు వలన  కొన్ని గిరిజన కుటుంబాల ఇళ్లను నేలమట్టం అయ్యాయి. సవర అప్పన్న, సవర పెద్ద సొంబురు అనే గిరిజన కుటుంబల ఇంటి పై కప్పులు ఊడి పడిపోవడం జరిగింది. ఈ మేరకు ఈ గిరిజన కుటుంబాలు వీధిన పడటంతో చుట్టుపక్కలో ఉన్న బంధువులు ఇంట్లో తలదాచుకున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిన పడ్డ ఈ గిరిజన కుటుంబాలను ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించాలని కోరారు.అలాగే జనసేన పార్టీ నుంచి మా వరకు పై నాయకులు ఈ సమాచారం తెలిపి మీకు మేము అండగా ఉంటాము అని భరోసా కలిపించారు. అదే విదంగా ఆ కుటుంబాలను హౌసింగ్ స్కీమ్ ద్వారా తక్షణమే కాలనీలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆర్థిక పరంగా ఈ గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి సవర రామూర్తి మరియు జనసైనికులు, బాధితులు తదితరులు ఉన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారుల స్పందించి పడిపోయిన ఇంటి రేకులను నష్టపరిహారాన్ని ఇప్పించాలని వినయపూర్వకంగా వేడుకుంటున్నామని తెలిపారు.

## పోలీసు యంత్రాంగానికి మనమందరం సహకరించాలి: రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గ ప్రజలకు జనసేన-తెలుగుదేశం-బిజేపీ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు వీర మహిళలకు ప్రతి ఒక్కరికి  ఈనెల 4వ తేదీ జరిగే కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా, గొడవలు గాని, భయానక వాతావరణం లేకుండా ఎలక్షన్ కమిషన్ మరియు పోలీసు యంత్రాంగం చాలా క్రమశిక్షణతో బాధ్యతగా తమ వంతు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. దానికి జనసేన పార్టీ నుండి అందరు కూడా పూర్తిగా సహకరించాలని రెడ్డి అప్పల నాయుడు ఆదేశించారు. రేపటి రోజున రాబోయేది కూటమి ప్రభుత్వమే ప్రశాంతమైన వాతావరణంలో లా అండ్ ఆర్డర్ ప్రజలందరికీ రక్షణగా ఉండాలని, ముఖ్యంగా జనసేన నాయకులు అందరూ కూడా క్రమశిక్షణతో ఉండాలి. గెలుపు ఓటములనేది రెండు పార్టీల అభ్యర్థులకు కూడా సమంజసమైనది. ఒకరికి నచ్చిన నచ్చకపోయినా ఏ విధమైన అల్లర్లు సృష్టించరాదని, జూన్ 4వ తారీఖు కౌంటింగ్ సందర్భంగా పోలీసులు విధించిన ఆంక్షలు ప్రకారం కార్యకర్తలు నడుచుకోవాలని రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. గెలుపు అనంతరం విజయోత్సవ ర్యాలీలు గాని, బాణాసంచా కాల్చడం ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం విరుద్ధమన్నారు. కావున నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించి క్రమశిక్షణతో ఉండాలి. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పోలీసు యంత్రాంగానికి మనమందరం కూడా సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో ఈ కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని జనసేన పార్టీ తరఫున ఏలూరు నగరంలో ఉన్న యువతి యువకులు, ఇతర పార్టీల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ జనసైనికులు, మెగా అభిమానులు ఎవరు ఎవరికి అసౌకర్యం కలిగించకుండా ఉండాలని, దీన్ని మనం క్రమశిక్షణతో పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పాటించాలని ఈ విధంగా తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కోశాధికారి పైడి లక్ష్మణరావు, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి, చిత్రి శివ, నాయకులు నూకల సాయి, బోండా రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మిశెట్టి వాసుని మర్యాదపూర్వకంగా కలిసిన సాదిరెడ్డి శ్రీనివాసరావు ఫ్రెండ్ సర్కిల్

శతఘ్ని న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త అమ్మిశెట్టి వాసుని 7వ డివిజన్ జనసేన ఉపాధ్యక్షులు సాదిరెడ్డి శ్రీనివాసరావు మరియు ఫ్రెండ్ సర్కిల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.






SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 02 జూన్ 2024

